చిన్నకథ

బస్తీ కావురం

"కాఫీ అయిందా?" అని కేకవేసింది చిట్టెమ్మ పీట మీద కూర్చుని తలతువ్వుకొంటూ

"ఇదిగో కలుపుతున్నా" నంటూ జానకి తడిబుంబట్టి తోడుగా విసరసాగింది.

పొగ్గులు తడిని మూరుసార్లు కాల్చి చల్లార పెట్టడం వల్ల నలికింపు వున్నాయి. ఆర్డే వేడి లేకపోవటం వల్ల కాఫీరసు మెల్లిగా కాగుతున్నాయి. పొగ్గులబస్తా అయిపోయిందని వారం రోజులై చెప్పినా జగన్నాథం విని పించుకొన్నట్టు లేదు.

"ఇంతాలస్య మయితే యెల్లాగ. మా వూళ్ళో అయితే యీ పాటికి రెండోమాటు గూడా త్రాగుదుం .....అబ్బబ్బా! అమ్మా! తలనొప్పే! ఇవన్ .." అంది చేతిలోని దువ్వెన్నక్కడే పడేసి తలపట్టుకొని చిట్టెమ్మ

"అయ్యో! ఏమ్మా, తలనొప్పా! అయ్యో బిడ్డా! ఏం చెయ్యను ఓ జానకీ! పిల్లకి తల నొప్పొచ్చింది. ఓమాటిల్లారా! అని కేకవేసింది గంగమ్మ కూటుకు తలపట్టుకొని.

"ఏమంత్తయ్యా పిల్చేవా? ఇదిగో కాఫీ తెచ్చానంటూ గ్లాసుక్రింద పెడుతుంది.

"అమ్మా, మా అత్తారూళ్ళో యీపాటికి బాలుసొప్పు త్రాగుదుమే. ఇదేమిటో యిక్కడ కొచ్చిం తర్వాత ఆ విడగాను మాచ్చేస్తోంది. అబ్బబ్బా!" అని ఓ గుక్కెడు కాఫీ త్రాగి "ఏ ఏమమ్మా అంత యిష్టంలేకపోతే పొమ్మ వాలిగాని ఇదేమిటే నీళ్ళకాఫీ" అని గ్లాసుడు కాఫీ క్రింద వొలకపోసి 'అమ్మా తలనొప్పే అబ్బబ్బా!' అంటూ చిట్టెమ్మ రల్లి వొళ్లో తల దాచింది.

"అయ్యో చిట్టితల్లి! ఏం చెయ్యనమ్మా..... అబ్బో. వొళ్ళు వెచ్చగావుంది బాబోయ్ జ్వరం వచ్చిందిరో. నా చిట్టితల్లికి జ్వరం వొచ్చిందేవ్ ఓ జానకీ! నా చిట్టిని నా బంగారు తల్లిని ఏ పాట్లు పెట్టుకొనేవ్. ఇదేమిటో యీదరిద్రపు మొకాన్ని వొట్టుకు అంటే విన్నాడుకాదు కోరికోరి కోతిని తెచ్చుకున్నాడు. ఈ భూతం వచ్చింది. మా కొంపకూల్చేస్తోంది" అంటూ రాగాలు మొదలెట్టింది గంగమ్మ

"ఆదేమిటం డత్తయ్యా. అల్లా కంగారు పడతారు. తలనొప్పి కమ్మతాంజనం రాస్తే పోతుంది. ఇదిగో సీసా" అంటూ సీసా యిచ్చింది జానకి.

"ఓసి పిచ్చిదానా, నాకుపు బాధ పిశే తెలుస్తుంటే నా చిట్టితల్లి లేకపోతే నే బ్రతగ్గలనా? ఆ కిడ్డిగాడికొస్తే నా బాధ నీకు తెలుస్తుందే, నా బంగారు తల్లికోస్కే బదులు కిడ్డిగాడికి రాకూడదూ" అంది గంగమ్మ.

"ఎందుకండత్తయ్యా కుస్రకుంకని చూచి అల్లా యిరవుతారు. వాడూ వొక్కడాయె మొన్నమొన్నటిదాకా తీసుకొని ఇప్పటికి రేపు కున్నాడు కొత్త" అంది జానకి చేరువనున్న కిష్టుణ్ణి దగ్గిరకు తీసుకొంటూ.

"అయితే మా అమ్మాయే నన్నమాట అంతబాధపడింది అవును. ఏదిస్తే తగిలింది. రెండురోజుల్నించి కాస్త తిరుగుతోందనుకొన్నాను. దాన్ని చూచి నీ కళ్ళల్లో వేసుకున్నావ్. నీ కళ్లు పోవా. నీ కిష్టం లేకపోతే పొమ్మనకూడదూ. పోతాం. ఇంత బాధ పెట్టకపోతేను.''

జగన్నాథం తలవు తీసుకొని కూరలనంచీ పట్టుకొని లోపల కొచ్చాడు.

"ఓరి నాయనా! నీ పెళ్లాం మనిషి కాదు రోయ్. భూతం రోయ్. మనల్నందర్నీ బతుకనియ్యదురా. చిట్టితల్లిని కళ్ళల్లో వేసుకొంది. దానికి చిట్టి తగిలింది. పెద్ద జ్వరం వొచ్చింది రోయ్ నా చిట్టితల్లికి" అంటూ వెనక్కటికంతెం ఓ స్తాయి హెచ్చించి రాగాలు తీయ నారంభించింది.

"అవ్వా! అమ్మో!" అంటూ అక్కడ నుంచీ ప్రక్కకి వొర్లింది చిట్టెమ్మ.

"అమ్మా! ఏమిటే ఈ గొడవ. ఏమైం చిందే" అన్నాడు జగన్నాథం.

"ఏం వుందిరా నాయనా, అంతా అయిపోయింది. అయ్యో! చిట్టితల్లికి జ్వరం వొచ్చిందిరా" అంది గంగమ్మ.

"దాన్ధర్మ తీసుకొస్తా నుండవే" అంటూ పైమీద తుండుగుడ్డ వేసుకొని వాకిట్లో కెళ్ళేడు జగన్నాథం.

* * *

డాక్టర్ చూసి ఏం చేదన్నాడు.

"ఆదేమిటయ్యా డాక్టరుగారూ ఏం లేదం టావేమిటి? నా చిట్టిల్లి యిందాకట్నుంచి మరణబాధ పడుతుంటే ఓ గాజుపుల్ల నోట్లో పెట్టి చూసి ఏమీ లేదనేస్తారా? ఏదో మందుబిళ్ళ, పత్యంబిళ్ళ, ఏదైనా తెలిసిపోయిందా! ఏ మూ ర మా! ఏం డాక్టరులో, ఏం లోకమో! మాకాలంలో మంగలిసాయెబుగా వొచ్చి చెయ్యి చూసి పొట్టం యిస్తే అల్లా తినివారేసినట్టు రోగం పోవలసిందే. ఈ కాలమేమిటో? ఈ డాక్టరేమిటో? .. అయ్యో వొళ్ళిలా కాగి పోతుంటే ఏం కాదంటావేమిటయ్యా" అంటూ గంగమ్మ చిట్టెమ్మ చెయ్యి చూస్తూ.

"ఊరుకోవమ్మా. నీకు తెలియదు' న్నాడు జగన్నాథం డాక్టర్ని సాగనంపుతూ

"అమ్మోడు. డాక్టరు చూసి జ్వరిముందని చెబితే మందుల కివ్వాలొస్తుందని అన్నయ్యే పనికి తెలిసిపోయింది! వి మా ర మా! ఏం డాక్టరులో, ఏం లోకమో! మాకాలంలో మంగలిసాయెబుగా వొచ్చి చెయ్యి చూసి పొట్టం యిస్తే అల్లా తినివారేసినట్టు రోగం పోవలసిందే. ఈ కాలమేమిటో? ఈ డాక్టరేమిటో? .. అయ్యో వొళ్ళిలా కాగి పోతుంటే ఏం కాదంటావేమిటయ్యా" అంటూ గంగమ్మ చిట్టెమ్మ చెయ్యి చూస్తూ.

"ఊరుకోవమ్మా. నీకు తెలియదు' న్నాడు జగన్నాథం డాక్టర్ని సాగనంపుతూ

"అమ్మోడు. డాక్టరు చూసి జ్వరిముందని చెబితే మందుల కివ్వాలొస్తుందని అన్నయ్యే సంపారంఖర్చు చూస్తున్నాను. ఎన్నిటిని సరిపోతుంది మీ 70 రూపాయల జీతం. అందుచేతనే అంత ప్రత్యేకంగా లేని విస్తరువు చెప్పటంలేదు. గట్టిగా చెబితే అప్పుచేసి తెస్తాను. అని నాకు తెలుసు ఇప్పుటికే బోలెడప్పులు పెరిగిపోయాయి! అంది జానకి నిట్టూరుస్తూ.

"ఓసవ్ జానకీ. పొయ్యి దిగనారి పోయింది ఇవ్వాళ మమ్మల్ని ఎత్తువుకో చెడతావా? మొగుడితో సరసాలాడుతూ"అని కేకేసింది గంగమ్మ.

జానకి కేమీ మాట్లాడకుండా పొగతో నిండిన వంటగది ప్రవేశించింది.

2

'అమ్మా, అన్నం మాడువాసనేస్తోంది' అంది చిట్టెమ్మ అన్నం కలుపుకొంటూ.

"ఏం చేస్తామమ్మ. మన కర్మం ఇల్లా కాలి పోయింది కాబట్టి దీనింటి కొచ్చామని ఎల్లా గయినా వెళ్ళుకోవాడమనుకొంటాం ..... ఏమీ! అయితే యిప్పుంటేపోతే పొమ్మనాలి గాని ఇలా పుప్పుకారం లేని కూరలు, వుడికీ వుడకని మెతుకులు ఎదేస్తావాయేం? మేమేమన్నా గడిరుకుక్కుపోయి వచ్చామనుకొంటున్నావా నీ యింటికి. అసలు నువ్వు తినే సొమ్మంతా ఎవరిది అనుకొంటున్నావు. మా ఆయనది. ఆ యన నా జతకు న్న కాలంలో నే నే మె గా డి గా సంపాదించి అవీ అక్షీ పోగుచేసి అప్పాయికి చదువు చెప్పించాను. ఆవా తెర్కుపోయి కొడుకేనో వుద్దరిస్తా డనుకొన్నాను ఇల్లాంటి రోజుల్లో నిండు విస్తరికి అన్నం పట్టుకెళ్ళి నుదుటిపాలిటీ మురికితొట్టెస్తో పారేస్తే బస్తీలో సంపారంచేసే ఏ సామాన్యవుట్టిలాగ మనసు కోలిందదు?

'నా కేమయినా యింత ముద్ద పడేస్తావా అదీ చెయ్యక ఏన్నే వండుకోమంటావా?' అంది గంగమ్మగారు నాన్నుంచేస్తూ.

ఆ పూటకి గట్టిగాడీగా బియ్యం పరి పోయాయి రాత్రికి రేషన్‌షాపునుంచి బియ్యం తెస్తానన్నాడు జగన్నాథం, ఈ కడుపు రోజుల్లో ఎవరిదిట కెడితే ఎవరిస్తా రప్పు. అక్కడికి చుట్టుపక్కల రెండ్రిళ్ళాళ్ళ నడిగింది. వాళ్లు మొండిచెయ్యి చూపేరు. ప్రక్కవాటాలోని రాజమ్మగారు రేపటి నుండో బాగుచెయ్యని రేషన్ బియ్యమో తవ్వెరిచ్చింది జానకి వాళ్లు నిండో పెట్టి స్నానానికి కనిమూతివద్ద కెళ్ళింది.

'అత్తగారు ముం దొచ్చింది అవిడకి తగ నాచారం రోజుకి కొంబయితొమ్మిది స్నానాలు చేస్తేనేగాని ముద్ద ముట్టదమ్మా. అందుచేత నాకి రోగ మొచ్చిందనవి" మీ అమ్మ తో టి ఇచుగు పొరుగమ్మ లక్కడతోటి చెప్పుకోటా ఏకా మల్లీ స్నానం చేస్తున్నావం"ది గంగమ్మ

"రోజూ చేసేదాని కన్నా మరో సారిచేస్తే మొక్క మొల్చి పోతానా. మళ్ళా మీరు తంటాలు పడ్డ మెందు"కని తల పిడపెట్టుకొంటూ అంది జానకి.

"అబ్బో. అత్తగారిమీద మహా అపేక్ష మంతురాలపు బయద్దేవావు. మా అమ్మమీద మా కెవరికీ అపేక్ష లేనట్లు" అంది చిట్టెమ్మ తన కోసం తెచ్చిన తమలపాకులకి సున్నం పట్టిస్తూ.

"నా కాపేక్ష వుందో, లేదో నీ కెందుకట్టా. అనవసరంగా అల్లా గనుకొంటావంది జానకి.

"అమ్మా, చూసేవుటే. నాకు నీ మీద ప్రేమ లేదుట" అంటూ చేతిలోని చెక్కుల సీనా క్రింద పడేసింది.

"ఏమే, దానికి ప్రేముందో, లేదో నువ్వు చూపొచ్చావుటే నా చిట్టి తల్లికి నే నడిగే ఎంతో ప్రేమ, నన్ను విడిచి ఓ క్షణమయినా వుండలేదు. నీ తల్లిమీద నీకు మహా ప్రేముంది చచ్చింది దాని ననడానికి." అంది గంగమ్మ

జానకి సమాధానం చెప్పక వంటింటిలోకి చేరి కొరకంచుల్ని పొయ్యిలో వేసి, వంట ప్రయత్నం చెయ్యసాగింది.

• • •

"నా కడుపు నొప్పొచ్చి వస్తే చూసి నంతో పిదామని యిట్లాం టన్నాం వెళ్లేపుటే అంత ఇష్టం లేకపోతే అ చూలకూడే పడెయ్యలేక పోయావా' అంటి విస్తరిని తోసేస్తూగంగమ్మ.

జానకి దుఃఖం ఆగలేదు. ఇంతకాలం నుంచీ కరడు కట్టిన దుఃఖం ఒక్కసారి కిట్టలు త్రెంచుకొని పొంగింది.

"ఎందుకం డత్తయ్యా అల్లా చేస్తారు ఇంట్లో బియ్యం లేకపోతే సక్కింటి వార్నడిగి బదులు తెచ్చేను. ఇప్పటికే మూడు రూపాయలయిందని వాట్ని దంచకుండా బాగుచేసి వండేను. తెచ్చిన రేషన్ వారానికి రెండు రోజుల్లోనే అఖరు. మిగిలా అయిదు రోజులకే బియ్యాలోని బియ్యం. అవయిన నవ్వంగా దొరికితే బాగానే వుండును. ఏ రోజు కారోజు గాని అవీ దొరకటం లేదు ఒకటికి నాల్గు రెట్లోని ప్రతి వస్తువా కొనే యీ రోజుల్లో మీరల్లా విస్తరిని తోసేస్తే ఎల్లాగ చెప్పండి?" అంది.

జానకి హృదయంలో తెలియని కోపం దాగిన అభిమానం ఒక్కసారి ఉరికాయి అసలా మాటలయినా ఆమె అనా లనుకోలేదు. కాని వాటంతట వి వాతావరణానికి ఉద్రేకంచెంది కొట్లాయి.



రాజమండ్రి పురపాలకసంఘంవారు, ఆంధ్ర గానసభా పరిషత్‌వారు ప్రొఫెసర్ ద్వారం వెంకటస్వామి నాయుడుగారిని సన్మానించిన సందర్భంలో తీయబడిన చిత్రం. మొదటి వరుసలో శ్రీ కోలంక వెంకట్రావు, శ్రీ మారెళ్ల కేశవరావు, శ్రీ దేవత రామమోహనరావు, ప్రొఫెసర్ ద్వారం వెంకటస్వామి నాయుడు, డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ యస్. క్రిష్ణయ్యచెట్టిగార్లను చూడవచ్చు

గంగమ్మ తారామండలానికి లేచింది అసి నీ యిల్లు వల్ల కాదుగాను. మేం వచ్చినీ సంసారాన్నంతా గుల్ల చేస్తున్నామా? ఏం మాటలే అవి. పిల్లకి రోగంగా వుందని ఎట్నంలో అబ్బాయి వున్నారు. పెద్ద డాక్టర్లకి చూపిస్తుదనీ తీసుకొచ్చానుగాని మాకేం గతి కనుక్కుపోయి రాలేదు నీ సంసారం కూల దొయ్యటానికి. ఎన్ని కబుర్లు నేర్పావ్ వన్నెలాడివి అయినా నిన్ననవలసిన పనేముంది లే ఇందితా మా వాడి తప్పు. వాడో తెలివితక్కువ దద్దమ్మ. పెళ్ళాం ఎల్లా ఆడిస్తే అల్లా గాడ తాడు. నేను నా కొడుకు కిటికి వస్తే నీ కెందుకే నా కొడుకు సొమ్ము తింటున్నాను గాని నీ బాబుగారి మూడేం తినటంలేదు. ఇది నా యిల్లు నా యిష్టం. నా యిల్లయితేనేం నేను కన్న కొడుకే ల్లయితేనేం' అంటూ రౌద్ర కారం దాల్చి గంగమ్మ తిరిమి చూసింది.

3

రాత్రి పీరుగంటలయింది జగన్నాథం సంసారితో బియ్యం పనికి సామాన్లు తెచ్చి వంటింటి గుమ్మంలో పెట్టాడు. ఓ పొట్లం తీసి జానకి చేతిలో పెట్టేడు పొట్లం విప్పి చూచి జానకి నిర్ఘాంత పోయింది.

'జానకి ఎన్నాళ్ళని అల్లా మానిన గుర్తులు కట్టుకు తిరుగుదావు? ఈ రెండు చీరలూ నీకు, ఆ ఆకుపచ్చ చీర చిట్టికని తెచ్చాను' అన్నాడు జగన్నాథం.

"ఏ పుంటే అవే కట్టుకుని కాలం గడుపుతాం గాని యీ డబ్బు యిచ్చుంటి రోజుల్లో అయిందుకు తెచ్చారండీ. మీ రంటే వీరిలో కెళ్ళేవాడు కాబట్టి కాస్త బుభంగా వున్నాది కట్టుకోవాలి తప్పదు. ఇంట్లో వుండేవాళ్ళకి మాకేం" అని వో నిట్టూర్పు విడిచింది.

గంగమవచ్చి "ఏమిట్రా అబ్బాయ్ తెచ్చావు? అంది.

"చీరలమ్మా"

"ఏనిరా నాయనా. చూడనీ ఓసారి ..... ఈ గులాబీరంగు, అకుపచ్చ. మన చిటికి బావుంటాయిరా! అంది.

చిట్టెమ్మకూడా అక్కడకొచ్చి చీరలు చూస్తూ"అమ్మా నాబట్టలన్నీ చిరిగిపోయాయ్! అంది గుణుస్తూ.

"చిరిగిపోతే పోనీలే. ఒరేయ్ అబ్బాయి, ఎట్టితల్లికి బట్టలు చిరిగిపోయాయిట్రా, ఈ మూడు కోకలూ దాన్ని తీసుకోనీ. మా అన్నయ్యెట్టాడని కట్టుకొని మురికిపోతుంది. నీ పెళ్ళాని క్కావలిస్తే వాచ్చే నెల్లో కొందువు గాని" అంది మూడు చీరలూ తీసి కూతురు కిస్తూ.

"అల్లాగయితే మీ అమ్మాయి గుడ్డకట్టుకో కుండా తిరుగుతోందా?" అంది జానకి రోషంతో.

"ఆ! ఆ! నాదెదురుపడుండానేంటి నోటి కేంలోస్తే అంతా అనెయ్యడం. చూసేవుట్రా అబ్బాయ్. నీ పెళ్ళాం ఏమంటోందో. చిట్టితల్లి గతి కడుక్కుపోయిందిట అంచేత నీ గుడ్డలు కట్టుకుంటోందిట అసలు దానత్తారికున్న ఆస్తిలో దీని వుట్టింటారికెన్నో వంతుందంట నా చిట్టితల్లిని దెప్పెవొయ్యటానికి. అబ్బా నువ్వాడదానికి లొంగేవాడవుకాదు కాబట్టి నీ పెళ్ళాం ఎదుట యిల్లా నిలబడగలుగుతు న్నాం లేకపోతే ఈపాటికి మమ్మల్ని నడి వాకిట్లో కీర్చివస్తేది. .....ఆ పుడు గా నబ్బాయి. ఈఏడు సంక్రాంతికి మీదావమరిది రాలేదు గదట్రా. ఆ పండల దావు పండక్కి రాక పోయినా గాని అమ్మాయి చేత పంపితే చాలా సంతోషిస్తాను అమ్మాయిని నెత్తిమీ దెట్టు కుంటాను. అ యి నా యి టు వంటి "గాస్కో" దావుల అత్తారింటి అల్లుళ్ళు కట్టు కోవాలి. నీకు నీ అత్తారి పెద్ద రాసు లే అమ్మాయి ఈ పంచెల దావు గూడా తీసి కెళ్ళి నీ పెళ్లోపెట్టమ్మా" అంటూ అక్కడ నించి లేచివెళ్ళింది

జగన్నాథం నిలువు గుడ్లేసుకొని చూస్తూ కూర్చున్న పాలన పాలయి పోయాడు బట్టల నిమిత్తం 50 రూపాయ లయ్యాయి అంతా అప్పే. అప్పులాళ్ళంతా త్యాగయ్య కిస్తల్లా కళ్ళెదుట కనిపించాయి. అతని తల తిరిగింది

"ఏం చేస్తాం మనమింకకే పెట్టి పుట్టేదు లేవండి మనమ్ము పాడుచేసుకొంటే యీవున్న గోడా కెడుతుంది"అంటూ జానకి ధైర్యంతో జగన్నాథాన్ని లేవతీసింది

"జానకి నిన్నూ నుమ పెట్టలేక పోయాను నేడూ ఇబ్బందిపెడుతున్నాను ఎందుకొచ్చిన జీవితం నాది ఇల్లా కష్టపెట్టి బ్రతికే కంటే చావడం మంచిది." అన్నాడు చేతులు తల మీద నుంచుకొని.

ఎందు కండీ అల్లా బాధపడతారు. ఉన్న దాంతోనే సర్దుకోవటంలో వుంది మానవుని తెలివి. ఈ నాడు లేనిది కావాలంటే వస్తుందా? మనస్సు చెడగొట్టుకో కండి అంది జానకి.

"వొచ్చినకి 70 రూపాయల బిల్లివ్వాలి నా జీతం ఆ బిల్లుకి సరిపోదేమో కూడాను ఏం చెయ్యమంటావు?" అన్నాడు.

"నాదేముంది ఓ జతగాజులున్నాయ్ వీటితో డ్రెస్సు ఇస్తు తీసుద్దాం."

"వొద్దు జానకి వొద్దు. అంతవని నేను చేయలేను ఎక్కడో తింటాలబడి తెస్తా నేను" అంటూ లేచాడు.

"భోజనంచేసి వెళ్ళండి. వంటయింది?

"నా కాకలికావడం లేదు జానకీ. మీరు తినండి. ఇప్పుడే వస్తా" అంటూ సిల్చివాలిలా రోడ్డెక్కాడు జగన్నాథం.

పిల్లాడికీ, అత్తగారికీ, అతనికుటుకీ భోజనాలుపెట్టి యిల్లు కిడిగి తలుపు గొన్నెంపెట్టి వచ్చి మందంమీద వాలింది జానకి. ఆమె మనస్సు వికలమయిపోయింది. తెల్లవారితే పాలమనిషొచ్చి కూర్చుంటుంది ఈ రెండు నెల్ల జాకే నాన రకరా చేస్తోంది రేపు జాకే యివ్వకపోతే పీడిని నడి తీసుకుంటుంది. తెలుకుల జాకి, ఇంకా చిల్లరజాకీలు జానకికి పిశాచాల్లా కనిపించాయి నిద్రమత్తు వచ్చింది కలతనిదుర. భర్త లోట్టుమీద కాలుకింద వద్ద ఇనిపించింది పడుకున్నదల్లా లేచి అటూ యిటూ చూసింది అత్తగారి పాదింపులు, ఊణదాతలు భర్తగాయాలు ఆమె శరీరాన్ని దెయ్యాలు పీక్కుతింటున్న ట్లనిపించింది వాకిటిగలువు తెరచి ఉన్నాదంలో వెలుపలికి వచ్చింది.

"ఎక్కడికి జానకీ?" అంటూ అప్పుడే మెట్లెక్కుతున్న జగన్నాథ మామె నాపు చేశాడు. ఆమె రెండు చేతులూ గట్టిగా పట్టుకొని లోనికి తీసుకొచ్చి 'ఏమిటి జానకీ? ఎక్కడికల్లా వరిగెడుతున్నా' వన్నాడు.

ఆమెమత్తు వదలి పి.

ఎక్కడికీలేదు. ఏవో పిచ్చిలలొచ్చే భయ పడి నట్టున్నాను! అంటూ చెంబులోని మంచి నీళ్ల త్రాగి మంచంమీద పడుకుంది.

జగన్నాథం కొక్కాపిన్ను సేకుకి తగిల్చి మంచంమీద వాలేడు.

4

ఆవీళ జానకికల్లి నుబ్బమ్మ కూతుర్ని చూచి రావడానికని వచ్చింది.

"అమ్మా మనకి సాయం యీవిడ కూడా తయారయిందెందుకే?" అంది చిట్టెమ్మ రహస్యంగా.

"ఏమోనే నాకేంతెలుసు, ఇల్లాగే వచ్చి పోయేవాళ్ళకి నక్రవయి పోయిం దీ కొంప అబ్బాయికి వచ్చేజీతం కాస్త వాళ్ళకీ, వీళ్ళకీ, తిళ్ళకీ చాలదు వాడికి మాత్ర మాజీతపురాళ్ళు తిప్పి ఇంకెక్కడినుంచి వస్తుంది వాళ్ళందరికీ పెట్టడానికి. వారికీ బస్తీ కాపురమా యె ఓడుంటే ఓడుండడు పాపం మానిపోయిన పెంచె కట్టుకెడతాడు ఆఫీసుకి. ఆవిడగాయింది ఎందుకు? తనచీరలేమో తన సుఖమేమో! వాడిగొంపేసున్నా కావాలా చీర కాస్తంత తూలిడితే పనికిరాదాయె బజలోనం పాణ్ణి రెట్టె తెప్పించింది మొన్న మా పేవుకదూ పాపం వాడెక్కడనుంచి తెస్తాడో" అంటూ సాగదీసింది గంగమ్మ.

ఆనాటి రాత్రి కడుపులోని బాధంతా కన్న తల్లితో చెప్పుకొని యేడ్చింది జానకి.

ఆవిడకే దుఃఖమాగింది కాదు. "ఏం చేస్తా మమ్మా మన అదృష్టం. అతను కెక్కి కొచ్చిన పక్షి కదా. తన సంసారం తను చూచుకొంటాడని పిల్ల నివ్వాం అతని సంపాదన యిల్లా అవుతుందని అనుకున్నామా?" అంది సుబ్బమ్మ.

"లోపంమీద ఎంతమంది కోడళ్ల అత్తగార్లవద్ద కాపురాలు చేయటం లేదమ్మా. అంతా యిల్లానే వున్నారా?" అంది జానకి

"కాపురాలు చేయకేం. అంద రత్తగార్లూ యిల్లానే వుంటే కోడళ్ళంతా గంగలో దిగాల్సిందే. నిన్ను కొన్నాళ్ళపాటు యింటికి తీసుకెడామనుకొంటున్నానే అమ్మమా." అంది సుబ్బమ్మ.

"ఒద్దే వాకికి హోటలు పెడుకులు పడవు. కలో గంజో వున్నదాంతో ఇద్దరం ఓ చోటుంటి కాదుకుత్రాగితే అదో ఆనందం. వాళ్ళు మాత్రం ఇంకెన్నాళ్లుంటారు. చిట్టెమ్మ మొగుడు వారిని పంపమని వ్రాసేడు" అంది జానకి

"సరేలే అత నొప్పుకోవాలిగా అడిగి చూద్దా"నంటి సుబ్బమ్మ.

• • •

"ఏమమ్మా. నీ కూతురు మాకు దాకికి రేపేసరి కలనిపోయుందనా పుట్టింటికి తీసుకెడతానంటున్నావా?" అంటి గంగమ్మ

'దుక్కుమక్కిల్లా వున్నవాళ్ళే మీకు దాకికి చేసేసరికి చిక్కిపోతాయి అల్లాంటివి మా అమ్మాయి అలవటుబుబరహా?' అంటి సుబ్బమ్మ.

"ఓయబ్బో నీ వాటుని నీకోడ చెప్పి తిట్టుకుంటోంటో నీ వాసమె నెన్ని బాధలు పెడుతున్నావో నీకేం తెలుసు. వాసం అది మా పెద్దిరా మాదిగిరా కిష్టతకి చేస్తే మానుండెలు పెడుమయి పోయేటి ఇంకోళ్ళని చెప్పి పోయ్యి లాని కొచ్చాపు అరిందావి." అంది చేతులు పిదరిస్తూ గంగమ్మ.

"నేనేం అరిందానని చెప్పుకుంటలేదు నా కోడల్ని బాధలు పెడుతున్నానని సువ్వన్నాపు గాని ఇంకెవ్వమా అల్లేదు ఎందుకమ్మా. అల్లా జారిపోసెల దానిలా చూడ్డానికా వంది సుబ్బమ్మ

ఇంతలో జగన్నాథ మొచ్చాడు

"మావనా నాయనా. పిచ్చాన్ని పెట్టరాని బాధలు పెడుతున్నామట. దాన్ని కోపుకు తినేస్తున్నానుట. మేం వొచ్చిం తర్వాత యిల్లంతా గుల్లయిందిట నువ్వేచెప్పు మాకేం కావాలి? ఓరోరెకు బియ్యమయితే మహా యెక్కువ. అంతేగాని మీ అత్తగార్లాంటి తిండిపోతులకిదో సత్రమయి పోయింది వాళ్ళ తిళ్ళకేనే సంపాదన చాలటంలేదు. మాకే మన్నా పెడ్తేవా? పోనేవా? ఎప్పుడన్నా ఓ రవిసిల గుడ్డయినా అమ్మా యెరుగునా? అంది గంగమ్మ జగన్నాథం ముందుకొచ్చి నిలబడి

"అబ్బాయ్. నా వొంట్లో బాగాలేదోయ్ ఓ వారంరోజులపాటు కాస్త పాయంగా వుంటుంది. అమ్మక్కి నాతో తీసుకెడతాను" అంటూ జవాబుకోసం యెదురుచూడకుండా వంటిట్లోకి వెళ్ళిపోయింది సుబ్బమ్మగారు.

"సరే లోపిద్దాం రెండి"అంటూ లడకగిడి లోకి నడిచేశాడు జగన్నాథం.

"జానకి."

"వస్తున్నా"నంటూ భర్త వెనకాలే నడిచింది

"మీ అమ్మగారు రమ్మంటున్నారు వెళ్ళి హడమా ఓ వారంరోజులపాటు?"

"నే వెడితే మీరేం చేస్తారండీ హోటలు మెతుకులు పడతారా ఏమున్నాన? అసలే దగ్గుకూ తుమ్ముతున్నాన" అంది జానకి

"ఆం ఫరవాలేదు వారం పదిరోజులకేపే చెయ్యదు ఈ లోపట అమ్మనీ, చిట్టినీ కొత్త పేటలో దిగవిడిచి వొస్తా"నన్నాడు జగన్నాథం.

"సరేలెండి" అంటూ లోపలి కెళ్ళింది జానకి కొంచెం విశ్రాంతి కడగుకుంటిదా అన్న సంతోషంతో ఓ చిన్న నవ్వు నవ్వేడు జగన్నాథం. కాని, అది సగంలోనే ఆగిపోయింది.

రాష్ట్ర రవాణా సలహా సంఘ సమావేశం

బస్సురూట్లు, టాక్సీల విషయంలో ప్రభుత్వానికి సూచనలు

మద్రాసు, జూన్ 18 — కొత్త బస్సు రూట్లు యిచ్చే ముందు ఇప్పుడున్న బస్సులు ప్రయాణంచేసే గరిష్ఠదూరం రోజుకు 160 మైళ్ళకు పెంచాలని రాష్ట్ర రవాణా సలహా సంఘం నేడు సూచించింది.

ఇప్పుడున్న టాక్సీలలో అయిదుగురు పెద్దవారిని కాని, నలుగురు పెద్దవారు, యిద్దరు పిల్లలనుగాని తీసుకు పోడానికి అనుమతించాలనీ, ఇందుకు టాక్సీల సిస్టులు పెంచరాదనీ సూచనను కూడా సలహా సంఘం ఆమోదించింది ఈ సందర్భంలోచట్ట సంబంధమైన చిక్కులను ప్రభుత్వం పరిశీలించాలని కూడా సలహా సంఘం కోరింది.

రవాణా మంత్రి డాక్టర్ యు. కృష్ణారావు గారి అధ్యక్షతను నేడు వెస్ట్ పేరియట్‌లో జరిగిన ఈసమావేశంలో ఆదికాపులలోనాటు శ్రీయుతులు జి. డి. నాయుడు, వై. రామబ్రహ్మం, శ్రీమతి టి కోటమ్మరెడ్డి మున్నగు అనధికార ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

నిగరంలో తిరిగే బస్సులలో 20 నుంచి 24 సీట్లు గల వాటిలో నలుగురు, 25 కు పైన సీట్లు వున్న వాటిలో అయిదుగురు నిలబడే ప్రయాణీకులు వుండవచ్చుననీ, ఇందుకోసం ఇప్పుడున్న సీట్లు ఎత్తు తగ్గించవలసిన అవసరం వుంటారాదనీ కమిటీ సూచించింది సీట్ల వెడల్పు పెంచనక్కర లేదన్నది

మోటారు బండ్లవారు బస్సులను ట్రెజరీలో కొకుండా ఆర్. టి ఓ ఆఫీసులలో కూడా చెల్లించవచ్చుననే సూచనను కమిటీ నిరాకరిస్తూ, పోస్టాఫీసులలో చెల్లించే విషయం యోచించదగునని సూచించింది.

కొత్త రూట్లు యివ్వడంలోగాని, యిప్పటి రూట్లలో కొత్త పర్మిట్లు యివ్వడంలోగాని ఇప్పటి విధానంలో మార్పులు అనవసరమని కమిటీ అభిప్రాయపడింది.

ప్రభుత్వ బస్సుల 'స్టేజీ' లకు నాలుగు మైళ్ల గరిష్ఠ ప్రమాణంగాను, రెండు మైళ్ల కనిష్ఠ ప్రమాణంగాను నిర్ణయించాలని సూచించాడు.

రూట్లను పొడిగించడానికి పాతవాటి స్థానంలో కొత్త మోడల్ బస్సులను అనుమతించడానికి ఆర్. టి వోలకు యిపు డున్న అధికారాలను కమిటీ ఆమోదించింది. ఈ సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తుంది.



• CHEAP • BEST • DURABLE •
Sulekha FOUNTAIN PENS
RS 3/- No 99 No 60 RS 2/12
ONE YEAR GUARANTEE
ONCE SPENT PAYS FOR EVER
EXEN INDUSTRIES
P. B. No. 4571 BOMBAY 8
స్టాకిస్టులు: ఆర్. వి. నాథం అండ్ సంపెనీ, బెంగళూరు-2.



సౌందర్యమునకు ఆధారము మీ చర్మము

రాజమండ్రి పురపాలకసంఘంవారు, ఆంధ్ర గానసభా పరిషత్‌వారు ప్రొఫెసర్ ద్వారం వెంకటస్వామి నాయుడుగారిని సన్మానించిన సందర్భంలో తీయబడిన చిత్రం. మొదటి వరుసలో శ్రీ కోలంక వెంకట్రావు, శ్రీ మారెళ్ల కేశవరావు, శ్రీ ద